


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# గుంటూరు పల్నాడు



# రేషన్ మాఫియా.. అడ్డుకోరేమయ్యా..!

- నిద్రలో జోగుతున్న అధికారులు
- తక్కువ ధరకు కొని విక్రయిస్తున్నారు
- యథేచ్ఛగా ఎల్లలుదాటి తరలింపు



**పిడుగురాళ్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గురజాల నియోజవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతోంది. పక్కనే నెల్లూరు కాకినాడ ఫోర్టులు దగ్గరగా ఉండడంతో ఇక్కడ తక్కువ ధరకు కొని అక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇక్కడ ఒక్కో కుటుంబం నుంచి కిలోల లెక్కన కొనుగోలు చేసి క్వింటాళ్ల లెక్కన బయట విక్రయిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉండి ఈ అక్రమ వ్యాపారంపై కనీసం దృష్టి లేదన్న ఆరోపణలున్నాయి.

**రేషన్ రవాణా ఇలా..**

గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లో గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం, తదితర గ్రామాలలో రేషన్ బియ్యాన్ని ఆటోలు మరియు డి.సి.యమ్ తదితర వాహనాల ద్వారా రాత్రివేళల్లో రేషన్ బియ్యం ప్రైవేట్ గూడంలకు, రైస్ మిల్లులకు తరలిస్తున్నారు.

**‘ప్రజా పంపిణీ బియ్యం పక్కదారి పడుతోంది. కూటమి ప్రభుత్వం కొలువు కొలువు తీరిన తర్వాత రాజకీయ అండదండలతో వ్యవహారానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రేషన్ బియ్యం సేకరణకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ముఠాలు పని చేస్తున్నాయి. చైన్ సిస్టంలా పని చేస్తూ ఒకరి నుంచి ఒకరు ప్రజల నుంచి బియ్యం సేకరిస్తున్నారు. వాటిని పెద్ద మొత్తంలో సేకరించి రైస్ ను తరలిస్తూ సొమ్ము చేసు కుంటున్నారు. సేకరించిన బియ్యానికి కిలోకు రూ.10వరకు కమీషన్ మిగులు తుండటంతో చాలా మంది దీనిని వృత్తిగా మలుచుకుంటున్నారు.’**

ఇటు పోలీస్ శాఖ నిఘా రాత్రి వేళల్లో లేకపోవడంతో రేషను వ్యాపారులకు సువర్ణ అవకాశంగా మారిందని చెప్పుకోవచ్చు. ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని తినేందుకు చాలా మంది ఇష్టపడటం లేదు. వీటిని వదిలి బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం కొంటున్నారు. ఇంట్లో దొడ్డు బియ్యం తినడం లేదని మరికొంత మంది విక్రయిస్తున్నారు. సగటున కిలోకు రూ.16చొప్పున దళారులకు, ఇతరులకు అమ్ముతున్నారు. మరికొన్ని చోట్ల ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో రేషన్ దందా జోరుగా కొనసాగుతోంది. ఆయా మండలాల్లో సేకరించిన రేషన్ బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడి బియ్యానికి ప్రక్కదేశాలలో మంచి డిమాండ్ ఉండటంతో కొంతమంది ఇదే

వివరాలు 2లో...

## పునరుత్పాదక శక్తి పరికరాలపై జిఎస్టీ తగ్గింపు

# కొత్త శకానికి నాంది

**పీఎం సూర్య ఘర్ చౌక విద్యుత్**

**కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే లు రామాంజనేయులు, నసీర్ అహ్మద్**




**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పునరుత్పాదక శక్తి పరికరాల పై జిఎస్టీ తగ్గింపు కొత్త శకానికి నాంది అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. శనివారం స్థానిక నగరంపాలెం డీసీఎంఎస్ కార్యాలయం అవరణలోని నెడ్ క్యాప్ జిల్లా కార్యాలయం వద్ద సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ లో భాగంగా రాష్ట్ర న్యూ మరియు రెన్యూబుల్ ఎనర్జీ డెవలప్మేంట్ కార్పోరేషన్ (నెడ్ క్యాప్) ఆధ్వర్యంలో పునరుత్పాదక శక్తి పరికరాలపై జీఎస్టీ తగ్గింపు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నెడ్ క్యాప్ వీసీ మరియు ఎండీ కమలాకర బాబు, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబుతో కలసి పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ లో భాగంగా నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నెడ్ క్యాప్ వీసీ, ఎండీ కమలాకర బాబు, నగరపాలక సంస్థ పులి శ్రీనివాసులతో కలసి జెండా ఊపి ప్రారంభించి, నెడ్ క్యాప్ కార్యాలయం వరకు కొనసాగిన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జరిగిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జీఎస్టీ కౌన్సిల్ జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా వివిధ రంగాలకు చెందిన వస్తువులపై తగ్గించిన పన్నుల శాతంపై దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కోసం విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అవగాహన కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో జిల్లా ప్రథమ


**ఇటీవలే కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో కలసి సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొనటం రాష్ట్రానికే గర్వకారణం అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. జిల్లాలోను అన్ని శాఖలతో పాటు పునరుత్పాదక (నెడ్ క్యాప్) ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం అబినందనీయం అని చెప్పారు.**

మిగతా 2 లో..

## కూటమి ప్రభుత్వానికి

# చట్టాలపై గౌరవం ఉంది

**రావిపాటిని అభినందించిన సీఎం**



**గుంటూరు, మేజర్ న్యూస్:** కూటమి ప్రజా ప్రభుత్వంలో పాలకులు న్యాయస్థానాలు చట్టాల పట్ల ప్రజలకు గౌరవం పెరిగేలా పరిపాలన అందించటం గొప్ప పరిణామం అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కొనియాడారు. ఎపి హైకోర్టులో నూతనంగా అడ్వొకేట్ గా నమోదు కాబడిన గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అభినందించారు. ఎపి హైకోర్టు ఆవరణలో బార్ కౌన్సిల్ అఫ్ ఎపి ఏర్పాటు చేసిన 35వ బ్యాచ్‌కు సంబందించిన నూతన న్యాయవాదుల ప్రమాణ కార్యక్రమంలో ఇటీవల గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి కాలేజ్ ఆఫ్ లో లా కోర్సులో ఉత్తీర్ణుడైన రావిపాటి సాయి కృష్ణ శనివారం ఎపి హై కోర్టులో బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుచేసిన “ఓత్ సెర్మనీ” కార్యక్రమంలో నమోదయ్యి ప్రమాణం చేశారు. అనంతరం మంగళగిరి తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీ. లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని మర్యాద పూర్వకంగా కలిసి తనకు ఎపి హై కోర్టు అడ్వొకేట్ గుర్తిస్తూ బార్ కౌన్సిల్ ప్రధానం చేసి నిద్ర పత్రాన్ని చూపించారు. ధ్రువపత్రాన్ని చూపి ముఖ్యమంత్రి చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గతంలో అప్పటి ప్రభుత్వం నియంతృత్వ అణిచివేత విధానాలలో భాగంగా తనపైన ఎన్నో అక్రమ కేసుల బనాయించారని అంతటితో ఆగకుండా ఎపి సిఐడి విభాగాన్ని సైతం తనపైన వాడి ఎటువంటి పోస్టు పెట్టకపోయినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డిపైన పోస్టు పెట్టినట్లు అక్రమ కేసు బనాయించి విచారణ పేరుతో తనను ఇంట్లో వారిని సైతం ఇబ్బంది పెట్టారని సీఎంకు వివరించారు. రెండేళ్ల క్రితం వరకు పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు, మీడియా ప్రతినిధులు ఎవరిపైన అక్రమ కేసులు బనాయించినా అండగా నిలిచానని తరువాత ఏర్పడ్డ కూటమి ప్రజా ప్రభుత్వంలో పాలకులు న్యాయస్థానాలు చట్టాల పట్ల ప్రజలకు గౌరవం పెరిగేలా పరిపాలన అందించటం గొప్ప పరిణామం అని ఇకపైన విధాన న్యాయవాదం చేస్తూ సామాన్య అమాయక ప్రజల సమస్యలు గొంతుకై తన వంతు రాజ్యాంగ విలువలు కాపాడుతూ న్యాయస్థానాన్ని గౌరవిస్తూ ప్రజానీకానికి చట్టాల ప్రాముఖ్యత న్యాయస్థానాల విలువ తెలియజేసేలా ముందుకు వెళ్తానని సాయి కృష్ణ తెలిపారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి



ప్రత్తిపాడు: మేజర్ న్యూస్: విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18 వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమణ పిలుపునిచ్చారు. శనివారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల విస్తృత స్థాయి సమావేశం రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఐక్య పోరాటం నినాదంతో దేశంలోని అన్ని సమరశీల పోరాటాల్లో సిఐటియు అగ్రభాగాన ఉందని తెలిపారు. 1991 నుంచి కేంద్రంలోని ప్రభుత్వాలు సరళీకరణ విధానాలు అమలు చేస్తున్నాయని, పెట్టుబడుదారులకు పెద్ద పీట వేశాయన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు లేవని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ల పరం చేసేందుకు మూడు నల్ల చట్టాలు తీసుకు వచ్చారని తెలిపారు. కౌలు రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారు అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులు తగ్గించారన్నారు. సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గమేనని, ప్రభుత్వ విధానాల వల్ల ఆ శ్రామిక వర్గమే చావలేక, బ్రతకలేక జీవితాన్ని ఈడుస్తున్నారన్నారు. యావత్తు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాడే మహత్తర కర్తవ్యాలను ఎలా నిర్వహించాలో ఆల్ ఇండియా మహాసభ చర్చిస్తుందని తెలిపారు. ఈ మహాసభలు జయప్రదం చేయడానికి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, నిర్వహణకు సంబంధించి సహాయ సహకారాలు ప్రజల వద్ద నుంచి కోరాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సిఐటియు మహాసభల జయప్రదం, ప్రచార నిర్వహణకు 11 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. సిఐటియు మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని కోరారు. పని ప్రదేశంలో వేధింపులు ఆపాలని కోరారు. అధిక పని భారాన్ని తగ్గించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులు కల్పించాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, షేక్ షమీ, పి సరళా దేవి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వారికి ఆచూకీ లభ్యం

**వినుకొండ మేజర్ న్యూస్:** బొల్లాపల్లి మండలం కనుమలచెరువు గ్రామపంచాయతీలో గత 25/ 8/ 2025 వ తేదీన గ్రామం నుండి కనిపించకుండా వెళ్లిపోయిన కందుకూరి మరియకుమారి, కందుకూరి అనురాధ, కందుకూరి ప్రభు కుమార్ లను బొల్లాపల్లి ఎస్సై షామీర్ భాష మరియు తమ సిబ్బందితో 17 /10/ 2025 న వారి ఆచూకీ తెలుసుకొని వారిని బొల్లాపల్లి పోలీస్ స్టేషన్ కీ తీసుకువచ్చి వారిని విచారించి సంబంధిత కుటుంబీకులకు అప్పగించడమైనది. కుటుంబ సభ్యులు ఈ విషయమై ఎస్సై షామీర్ భాష కి కి కృతజ్ఞతలు తెలియజేశారు.






## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ధూళిపాళ్ళ, వడ్రాణం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పెదకాకాని మండలం పెదకాకాని, అగతావరప్పాడు గ్రామలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ప్రజలకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి అవగాహన కల్పించి వారి చేత ప్రతిజ్ఞ చేయించిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ వడ్రాణం మార్కండేయ బాబు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద జరిగిన దాడి అనాగరికం

**వినుకొండ మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి మీద జరిగిన అనాగరిక దాడినీ నిరసిస్తూ అరుంధతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. తదుపరి బొల్లాపల్లి %వీ=ా% యం ఆర్ ఓకి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ సంఘం అధ్యక్షులు దాసరి కోటేశ్వరావు మాట్లాడుతూ భారతదేశంలో పలు రాష్ట్రాలలో దళితులపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండిస్తూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిఖా రామయ్య, పత్రా లింగయ్య, కడియం మరియబాబు, పత్రా రాంబాబు, శికా కోటేశ్వరరావు, ధూపాటి బాబు, మన్నం వెంకయ్య, సికా సాగర్ బాబు, శిఖా బాలయ్య, గుజ్జర్లపూడి నాగరాజు, మాచర్ల అప్పయ్య, గోకనకొండ రాజు, మనం వెంకయ్య, మన్నం నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు...




# రైతులకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన





**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల వై కన్వెన్షన్ హాల్ నందు శనివారం జరిగిన రైతులకు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపుపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ పరికరాలు, ఎరువులు మరియు ఇతర వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ద్వారా పొందే ప్రయోజనాలను, అలాగే పన్నుల విధానం గురించి పూర్తిగా తెలుసుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వ్యవసాయ రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పన్నుల రాయితీలు, వాటిని సద్వినియోగం చేసుకునే విధానాలపై ఆయన రైతులకు వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రేషన్ మాఫియా.. అడ్డుకోరేమయ్యా..!

మొదటి పేజీ తరువాయి..

పనిగా పెట్టుకొని బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నారు. ఇక్కడ కిలోకు రూ.14నుంచి 18వరకు కొనుక్కొని అక్కడ కిలోకు రూ.20నుంచి 25వరకు అమ్ముకుంటున్నారు. ప్రతినెల ఓకటవ తారీకు నుండి ఇరవై వ తారీకు వరకు ప్రతి నిత్యం రాత్రి వేళల్లో ద్విచక్రవాహనాలు, బొలేరో, ఆటోల్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇక ప్రక్కరాష్ట్రంలో కొన్ని మండలాల నుంచి డి. సి. ఏం ద్వారా బియ్యాన్ని చేర్చుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం నిఘా ఉంచితే అంత బయట పడుతుంది. అందికారుల మొద్దు నిద్ర వలన అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. కొంత మంది రేషన్ ఇచ్చే డీలర్ల వద్ద నుంచే బియ్యాన్ని సేకరిస్తున్నట్లు సమాచారం. డీలర్లు బియ్యం పంపిణీ చేస్తున్న సమయంలోనే దళారులు లబ్ధిదారుల నుంచి అక్కడే కొనుగోలు చేస్తున్నారు.

### తూతూ మంత్రంగా దర్యాప్తు..

జిల్లాలో రోజుల వ్యవధిలోనే అధికారులు అక్రమంగా నిల్వ ఉంచి, తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకుంటున్నా వాటి మూలాల్లోకి మాత్రం వెళ్లడం లేదు. పట్టుబడిన వ్యక్తులు ఎక్కడి నుంచి వాటిని సేకరించారు. ఎన్ని నెలల నుంచి వ్యాపారం సాగుతోంది. తదితర అంశాలపై లోతుగా దర్యాప్తు జరగకపోవడం వల్లనే కేసులు నమోదైనా మళ్లీ ఇదే దందా సాగిస్తున్నారు. లేదంటే వారి ప్రతినిధులను ఈ వ్యాపారంలో దింపి వెనుక నుంచి నడిపించడం లాంటివి చేస్తున్నారని తెలుస్తోంది. దొరికిన బియ్యానికి లెక్కలు అడిగి చర్యలు తీసుకుంటున్నారు. తప్ప వారి వ్యాపార చరిత్రపై ఆరా తీయడం లేదు. ఇప్పటికైనా అధికారులు బియ్యం అక్రమ రవాణాపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వ్యక్త పరుస్తున్నారు.

## పునరుత్పాదక శక్తి పరికరాలపై జిఎస్టీ తగ్గింపు
## కొత్త శకానికి నాంది

మొదటి పేజీ తరువాయి..

స్థానంలో నిలిచిందన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాధనలోని పది సూత్రాలలో ఎనర్జీ భద్రత ప్రదాన అంశమని తెలిపారు. పునరుత్పాదక ఇందన వనరుల ద్వారానే ఇది సాధ్యమని చెప్పారు. జీఎస్టీ 2.0 లో సోలార్ ప్యానెళ్లపై జీఎస్టీ పన్ను తగ్గింపు వలన సూర్యఘర్ ద్వారా రూఫ్ టాప్ సోలర్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేవారికి, కుసుమ పథకం ద్వారా వ్యవసాయ మోటర్లకు సోలర్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేవారికి మరింత ఎక్కువుగా నగదు పొదుపు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. నెడ్ క్యాప్ వీసీ, ఎండీ కమలాకర బాబు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణల కింద పునరుత్పాదక శక్తి పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5శాతంకు తగ్గించటం జరిగిందన్నారు. దీని వలన రూఫ్ టాప్ సోలార్ 3 కిలోవాట్ల యూనిట్ ఏర్పాటు రూ.9,000/- రూ.10,500/- వరకు చౌకగా లభిస్తున్నాయన్నారు. వ్యవసాయానికి కుసుమ పథకం ద్వారా ఏర్పాటు చేసుకునే సోలార్ వ్యవసాయ పంపుసెట్లుకు గణనీయంగా ఖర్చు తగ్గుతుందన్నారు. రాష్ట్రంలో పీఎం సూర్యఘర్, కుసుమ పథకం ద్వారా నిర్దేశించిన యూనిట్లు ఏర్పాటు ద్వారా సుమారు రూ.1200 కోట్లు వరకు ప్రజలకు ఆదా అవుతుందన్నారు. సోలార్, పవన, టైడల్ సముద్ర అలల శక్తి, బయోగ్యాస్, వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే పరికరాలపై పన్ను రేట్లను తగ్గించటతో విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల వలన పునరుత్పాదక ఇందన శక్తి పరికరాలు చౌకగా లభిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలలో పునరుత్పాదక శక్తి పరికరాలపై పన్నుల తగ్గింపు వలన సోలార్ వ్యక్తిగత యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారితో పాటు, వాణిజ్య సంస్థలకు గణనీయంగా ఆదా జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, నెడ్ క్యాప్ జిల్లా మేనేజరు కృష్ణా రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్ బాబు, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, తహాశీల్దారు వెంకటేశ్వర్లు, సీపీ విధ్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# హరిత జిల్లాకు ప్రజలు భాగస్వామ్యం కావాలి







**గుంటూరు మేజర్ న్యూస్:** నగర ప్రజలకు పరిశుభ్రంగా, మంచి వాతావరణం అందించేలా నగరపాలక సంస్థ తరుపున కృషి చేస్తున్నామని నగరపాలక సంస్థ మేయరు కొవెలమూడి రవీంద్రబాబు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు కాంపౌండ్ వద్ద గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో క్లీన్ ఎయిర్ అంశంపై నిర్వహించిన ర్యాలీని నగరపాలక సంస్థ మేయర్ కొవెలమూడి రవీంద్ర బాబు, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, కమిషనర్ పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు గళ్ళ మాధవితో కలసి ప్రారంభించారు. ప్రజల్లో కూడా అవగాహన కల్పించడం ద్వారా రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ నగరంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ గుంటూరు జిల్లాను క్లీన్ మరియు గ్రీన్ గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఒక అంశంతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ నెల క్లీన్ ఎయిర్ థీం తో అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామన్నారు. ఇటీవలే స్వచ్ఛ అవార్డుల కార్యక్రమం నిర్వహించటం జరిగిందని, గుంటూరు జిల్లా అనేక విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో స్వచ్ఛ అవార్డులు సాధించిందన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించటానికి ప్రజలు పబ్లిక్ ట్రాన్స్ పోర్టు ను వినియోగించాలని, కనీసం వారంలో ఒక్కరోజు అయిన మోటరు వాహనాలకు బదులు సైకిళ్ళు వినియోగించాలన్నారు. గుంటూరులో గాలి నాణ్యతను పెంపోదించేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో 7 శాతమే ఉన్న పచ్చదానాన్ని పెంచేందుకు అన్ని శాఖల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాలకు కార్యచరణ రూపొందించటం జరుగుతుందని వివరించారు. శాసనసభ్యుల గల్లా మాధవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర సాదన దిశగా ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వఛ్చత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. పర్యావరణ కాలుష్యం తగ్గించటానికి పచ్చదనం పెంపొదించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొదించి స్వచ్ఛ గుంటూరు, గ్రీన్ గుంటూరు సాధన దిశగా ప్రజల బాగస్వామ్యంతో కృషి చేస్తామని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ గుంటూరు నగరం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం లో నమోదై ఉందని తెలిపారు. నగరంలో వాయు కాలుష్యం తగ్గించి, స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ఈ సీజన్ లో 5 లక్షలు మొక్కలు నాటడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర లో శనివారం నగరంలోని 57 వార్డ్ ల్లో ప్రజలకు అవగాహన కోసం ర్యాలీలు, కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. క్లీన్ ఎయిర్ అంశంపై రూపొందించిన ప్లేకార్డులను ప్రదర్శిస్తు నగర పౌరులు, స్వఛ్ఛంధ సంస్థ ప్రతినిధులు, విధ్యార్ధులు, మున్సిపల్, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు సిబ్బంది నగరంపాలెం, హిందూ కళాశాల సెంటరు మీదుగా శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. విజ్ఞాన మందిరం ప్రాంగణంలో మొక్కలు నాటి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపట్టడం జరిగింది. హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ చక్రవర్తి, డీటీసీ సీతారామిరెడ్డి, డీప్యూటీ డీఎంహెచ్ఓ సువర్ణబాబు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసు, వెంకటకృష్ణయ్య, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, తహశీల్దారు వెంకటేశ్వర్లు, అధికారులు, వివిద డివిజన్ల కార్పొరేటర్లు, విద్యార్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాత్రి వేళలో అనధికారికంగా
# బైకుల మీద తిరిగితే కేసు నమోదు

**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** రాత్రి వేళలో అనవసరంగా రోడ్లపై తిరిగితే ఇక అంతే సంగతులు.. టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కింద ఒక్కరోజులో 106 మందిపై జిల్లా ఎస్పీ వకుల్ నమోదు చేయించారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, రాత్రి సమయాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, అనవసరంగా రోడ్లపై తిరుగుతూ ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. టౌన్ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారం మొత్తం 106 మందిపై 104 కేసులు నమోదు చేసి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణతో పాటు,రాత్రి వేళల్లో జరిగే చట్టవ్యతిరేక చర్యలను నిరోధించడం ఈ ప్రత్యేక డ్రైవ్ యొక్క ఉద్దేశ్యమని, మద్యం సేవించి రాత్రి వేళల్లో రోడ్లపై తిరగడం వలన గొడవలు, అల్లర్లు, దొంగతనాలు మరియు ఇతర నేరాలు జరగవచ్చున్నారు. అనుమానాస్పద వ్యక్తులు గానీ, ప్రజా శాంతికి భంగం కలిగించే వ్యక్తులు గానీ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్కి సమాచారం ఇవ్వాలని ఎస్పి వకుల్ జిందాల్ కోరారు.

# సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుదాం

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సేంద్రియ ఎరువులతో సాగు సులభతరం , రైతన్నలకులాభదాయకమే లక్ష్యంగా షణ్ముఖ ఆగ్రోటెక్ సంస్థ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ శశిధర్ అన్నారు. శనివారం పల్నాడు జిల్లా వినుకొండ మండలం వినుకొండ గ్రామంలో షణ్ముఖ ఆగ్రోటిక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో సేల్స్ జనరల్ మేనేజర్ డి.సురేష్ బాబు రసాయన ఎరువులు వద్దని సేంద్రియ ఎరువులు ముద్దని సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. ముఖ్యంగా ఎర్ర రేగడి ఇసుక నేలల్లో వరి, మిర్చి, పొగాకు, మొక్కజొన్న పంట అధిక దిగుబడులు పొందేందుకు రైతులకు తగు సలహాలు సూచనలు వివరించారు. షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత15సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ ,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూక్ష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్ గోల్డ్, అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల విరాట్ ప్రోమ్, %జమీూ% పొటాష్ వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. నడిగడ్డ గ్రామం లోవ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు మిర్చి,వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఏరియా రీజినల్ మేనేజర్ కె.కోటి రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వి.రామకృష్ణ, ఏరియా సేల్స్ మేనేజర్ కె.నరసింహారావు, అసిస్టెంట్ మేనేజర్ బిల్లా నవీన్ మరియు సేల్స్ టీం, మార్కెటింగ్ టీం, ఫీల్డ్ టీం పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలి



**గుంటూరు మేజర్ న్యూస్:** మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని దీనివల్ల పేపర్, ప్లాస్టిక్ వాడకం తగ్గించటం వల్ల పర్యావరణహితానికి తోడ్పడిన వాళ్లమౌతామన్నారు. కార్యాలయ పరిసరాల్లో వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైతే చిన్నపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సాధ్యంకాని పక్షంలో తొలగించాలన్నారు. వినియోగంలో లేని పాత కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఈ–వేస్ట్ ను శాస్త్రీయ పద్దతిలో తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరి స్థాయిలో వారు ఆలోచన చేసి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర వైపు పయనించాలని సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలియజేశారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజూ కొంత సమయం కేటాయిస్తానని .... మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ వైపుగా తీర్చిదిద్దేలా నా వంతు కృషి చేస్తానని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, చీఫ్ ఇన్ ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్, డిప్యూటి డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, డీ. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్వీ మోహనరావు, వీరభద్రరావు, తిరుపాల్, డిప్యూటీ ఇన్ పర్మేషన్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఏఏవో నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పీజీ వైద్య విద్యలో
# కొత్తగా 106 సీట్లు
### మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**గుంటూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. రాష్ట్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ సీట్ల కేటాయింపు విషయమై కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ జేపీ నడ్డాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా మాట్లాడారు.

**జనరల్ మెడిసిన్, గైనిక్ కోర్సుల్లో 20 వంతున...!**

కిందటేడాది చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్–26, ఎనస్థీషియా–12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసింది.

**కొత్త 5 కళాశాలలకు తొలిసారిగా..**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి.

మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల–16, రాజమహేంద్రవరం–16, విజయనగరం–12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచండి

నరసరావుపేట మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, సిబ్బంది ప్రవర్తన గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగం వచ్చిన ప్రతి వ్యక్తికీ మొదట ప్రభుత్వ ఆసుపత్రి గుర్తుకు వచ్చేలా సిబ్బంది పని తీరు ఉండాలన్నారు.

# సైకిల్ ఎక్కిన వైయస్సార్సీపి ఎంపీటీసీలు



**పెదకాకాని మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో అభివృద్ధి జరుగుచున్న ప్రజల రాజధాని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం 14 నెలల నుంచి జరుగుతున్న అభివృద్ధి చూసి పెదకాకాని గ్రామం ఎంపీటీసీలు షేక్ గుల్జార్ బేగం మాతంగి నిర్మల ఆగతావరప్పాడు గ్రామం ఎంపీటీసీ కుంచాల కోటిరెడ్డి శనివారం ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నాయకత్వంలో పొన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై గత ప్రభుత్వంలో ఎన్నికైనప్పటికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదు వారికి న్యాయం చేయాలంటే సరైన నాయకత్వం కింద మేము నడవాలి అని సదుద్దేశంతో పెదకాకాని మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం తప్ప ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో
# మహిళల ఆందోళన

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** చిట్టిల నిర్వాహకులు రూ. 2 కోట్ల మేరా మోసం చేశారని గుంటూరు నగరం పాలెం పోలీస్ స్టేషన్ లో మహిళలు ఆందోళన చేపట్టారు. గుంటూరు ఏటి అగ్రహారం, 13వ, నేను ఒక చెందిన నరసమ్మ,అన్నపూర్ణ, నాని, సాయి నలుగురు తమని మోసం చేశారని, మాకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పదుల సంఖ్యలో బాధితులకు కోట్ల రూపాయలు కుచ్చి టోపి పెట్టిన (చిన్నారి) అన్నపూర్ణ, ఏటి అగ్రహారం 13 వ లైన్ కి చెందిన బాధితుల నగరంపాలెం స్టేషన్‌కి క్యూ కట్టిన వైనం. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# నగరాభివృద్ధిలో ఆస్తిపన్ను వసూళ్లు కీలకం





**గుంటూరు, మేజర్ న్యూస్:** నగరాభివృద్ధిలో ఆస్తిపన్ను వసూళ్లు కీలకమని, ప్రతి వార్డు సచివాలయం పరిధిలో బకాయిలు మరియు ప్రస్తుత పన్ను నూరు శాతం వసూళ్లు చేసేలా అడ్మిన్ కార్యదర్శులు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, అధికారులు కృషి చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులతో రెవిన్యూ వసూళ్ళ పై ప్రత్యేక సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో విస్తృతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రానున్న కాలంలో నగర సమగ్రాభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. అభివృద్ధి పనులకు పన్ను వసూళ్లు అతి ముఖ్యమని నగరంలో పన్ను బకాయిదారులు కూడా సకాలంలో పన్ను చెల్లించి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, త్రాగునీటి పన్ను మీటర్ల చార్జీల వసూల్లల్లో అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసి, పన్ను వసూళ్ళ పై పురోగతి లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 21 నుండి రోజువారీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పన్ను వసూళ్లపై సమీక్ష చేస్తామన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరికి సచివాలయంలో నూరు శాతం పన్ను వసూళ్లు లక్ష్యంగా ఉండాలన్నారు. అడ్మిన్ కార్యదర్శులతో పాటు, ఆర్ఐ, ఆర్ఓ, డిప్యూటీ కమిషనర్లకు కూడా లక్ష్యాన్ని నిర్దేశించాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో మొండి బకాయిదారుల లిస్టుల మేరకు వెళ్లి, వారు స్పందించకుంటే అత్యవసర సేవలు తొలగించడం, ఆస్తులు జప్తు చేయడానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తమ రోజు వారీ క్షేత్ర స్తాయి పర్యటనలో డిమాండ్ నోటీసు లు పంపిణీ, పన్ను వసూళ్లు, అన్, అండర్ అస్సేస్మేంట్ల గుర్తింపు పై ప్రత్యేక తనిఖీలు చేపడతామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు రవి కిరణ్ రెడ్డి, సాదిక్ బాష, రెహ్మాన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# న్యాయవిజ్ఞాన సదస్సు

**వినుకొండ మేజర్ న్యూస్:** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాలతో, ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ అమరావతి వారి సూచనలతో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. గుంటూరు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి సూచనలతో వినుకొండ పట్టణంలోనే జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫస్ట్ వార్డ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు బార్ అసోసియేషన్ సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన . ఈ సదస్సులో " ప్రొవిజన్స్ ఆఫ్ ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 " అనే అంశం మీద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి జాతీయ జెండా ను ఎలా ఉపయోగించాలో ఎలా డిస్మాండల్ చేయాలో న్యాయమూర్తి ఎం మహతి వివరించారు. బార్ అసోసియేషన్ సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్, ట్రెజరర్ వరగాని శివ శంకర బాబు,ఆళ్ల మహేశ్వర్ రెడ్డి, ఐనాల నాగపద్మ, జెడ్ పి హెచ్ గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బి శైలజ కుమారి, కళాశాల సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ మేళా

**నరసరావుపేట మేజర్ న్యూస్:** డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీపఎస్ఎస్ డి సి), స్తానిక నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు చదలవడ అరవిందబాబు అధ్యరంలో, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల,కేసనపల్లి, నరసరావుపేట సంయుక్త ఆధ్యర్యంలో జాబ్ మేళను నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ది అధికారి ఈ. తమ్మాజి రావు , ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల,కేసనపల్లి, నరసరావుపేట యం.డి మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ, ఈ నెల 29 వ తేదిన, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల,కేసనపల్లి, నరసరావుపేట, పల్నాడు జిల్లా నందు జాబ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ డ్రైవ్ ను నరసరావుపేట నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు బహుళ జాతి కంపినిలు సుమారు 30 కి పైగా కంపెనీలు పాల్గొంటున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 13,000 - 40,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా,ఫార్మసి మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-35 సం॥ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు. 29-10-2025 (బుధవరం) ఉదయం 9:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును. ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల,కేసనపల్లి, నరసరావుపేట, పల్నాడు జిల్లా సంప్రదించవలసిన నంబర్లు: వీరంజినయులు:9160200652, సురేష్ : 9100566581. ఔత్సాహిక యువతి యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.

# కూటమి ప్రభుత్వంలో శరవేగంగా అభివృద్ధి పనులు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లలో అధికారం వెలగబెట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి గ్రామాల్లో రోడ్లను సైడ్ కాలువల నిర్మాణాలను నిర్లక్ష్యం చేసిందని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పేర్కొన్నారు శనివారం పెదకాకాని మండల పరిధిలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు ఆగతావరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు 20 లక్షలు గ్రాంట్ నిధులతో రోడ్డుకు శంకుస్థాపన. రోడ్డు నుంచి గైరబోయిన శ్రీనివాసరావు ఇంటి వరకు 5 లక్షలు గ్రామం పంచాయతీ నిధులు గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన ఆగతావరప్పాడు గ్రామం యానాది కాలనీలో 10 లక్షలు గ్రామం పంచాయతీ రాజ్ నిధులుతో అంతర్గత రోడ్లుకు రోడ్లు శంకుస్థాపన. ఆగతావరప్పాడు గ్రామం కాలనీ లో 10 లక్షలు నిధులుతో రోడ్డు ప్రారంభోత్సవం ఆగతావరప్పాడు గ్రామం కాలనీలో 20 లక్షలు గ్రామం పంచాయతీ రాజ్ నిధులుతో అంతర్గత రోడ్లుకు రోడ్లు శంకుస్థాపన పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వెదురుగా 3.50 కోట్లు నిధులులతో పెదకాకాని మైయిన్ సెంటర్ నుంచి ఆగతావరప్పాడు వయా వెనిగండ్ల మీదగా పోవు రోడ్డుకు కాల్వలు మరియు రోడ్డుకు శంకుస్థాపన. కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ పాల్గొన్నారు. పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కండేయ బాబు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు అనంతరం పెదకాకాని మండలం అగతవరప్పాడు గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిట్టు సుబ్బారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చూపించుకొని ఇంటికి రావడం తో విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గసుబ్బారెడ్డి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 11 చెక్కులను 6,49,278/- రూపాయల మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు





## గవర్నర్ ను కలిసిన జిల్లా అధికారులు

నరసరావుపేట మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ పర్యటన నేపథ్యంలో జిల్లాకు విచ్చేసిన గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావులు

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహనా ర్యాలీ



**నరసరావుపేట మేజర్ న్యూస్** : ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం నరసరావుపేట పట్టణంలోని టౌన్ హాల్ వద్ద ద్విచక్ర వాహనాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ, ట్రాఫిక్ పోలీస్ విభాగం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనాల యజమానులతో భారీ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ర్యాలీని ప్రారంభించారు. టౌన్ హాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన రహదారుల గుండా సాగి, జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై అవగాహన కల్పించే స్లోగన్లు, ప్లకార్డులతో జనాలను ఆకట్టుకుంది. విద్యార్థుల ర్యాలీలో స్కూల్, కాలేజీ విద్యార్థులు పాల్గొని, జీఎస్టీ 2.0 ద్వారా వచ్చే ఆదాయాల గురించి చర్చించారు. ఆటోలు, ద్విచక్ర వాహనాల ర్యాలీలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సాగాయి. స్టాల్స్‌లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గుదలతో వచ్చే ప్రయోజనాలను వివరించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రజలు స్టాల్స్‌ను సందర్శించి, జీఎస్టీ సంస్కరణల గురించి అధికారుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జీఎస్టీ 2.0 పట్ల అవగాహన పెంచడమే లక్ష్యమని ఆర్గనైజర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ఆధ్వర్యంలో డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో "జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశంలోని సామాన్యుడికి భారీ ఉపశమనం కలిగిస్తున్నాయి. సెప్టెంబర్ 22, 2025 నుంచి అమల్లోకి వచ్చిన ఈ సంస్కరణలతో జీఎస్టీ స్లాబ్‌లు 5% మరియు 18%కు సరళీకరించబడ్డాయి. గతంలో 12% మరియు 28% స్లాబ్‌లు తొలగించడంతో వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయి. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఈ సంస్కరణల ద్వారా సంవత్సరానికి రూ. 8,000 కోట్లు ప్రజలు ఆదా చేసుకోనున్నారు" అని అన్నారు. "ద్విచక్ర వాహనాలపై (350 సీసీ వరకు) జీఎస్టీ 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 1 లక్షల ధర ఉన్న బైకుపై రూ. 10,000 వరకు ఆదా అవుతుంది. చిన్న కార్లపై కూడా 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 10 లక్షల ధర ఉన్న కారుపై రూ.1,00,000 పైగా లాభం చేకూరుతుంది" అని వివరించారు. "ట్రాక్టర్లు మరియు వాటి భాగాలపై జీఎస్టీ తగ్గుదలతో రైతులకు భారీ ప్రయోజనం. గతంలో 12-28% మధ్య ఉన్న రేట్లు ఇప్పుడు 18%కు సరళీకరించబడ్డాయి, దీంతో రూ. 2 లక్షల ట్రాక్టరుపై రూ. 20,000 వరకు ఆదా అవుతుంది. ఎలక్ట్రానిక్ వస్తువులు లాంటి టీవీలు, రిఫ్రిజిరేటర్లపై 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 50,000 ధర ఉన్న టీవీపై రూ. 5,000 పైగా లాభం వస్తుంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "ఈ 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' క్యాంపెయిన్ ద్వారా ప్రజలు ఈ ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ అవగాహన కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో విస్తరిస్తోంది" అని అరవింద బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రానున్న మూడు రోజులు వర్షాలు

**గుంటూరు మేజర్ న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.ఇది ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణమధ్య బంగాళాఖాతం,పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండముగా బలపడే అవకాశం ఉందన్నారు.దీని ప్రభావంతో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.ఆదివారం(19-10-25) శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు విజయనగరం(జి) నెల్లిమర్లలో 49.7మిమీ, కృష్ణా(జి) ఘంటసాలలో 44.7మిమీ, తిరుపతి(జి) 27.7మిమీ వర్షపాతం నమోదైందని తెలిపారు.

# డీఎస్సీ ఎంపికైన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** శనివారం నరసరావుపేటలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డీఎస్సీ ఎంపికైన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు విశిష్ట అతిథులుగా జిల్లా రెవిన్యూ అధికారి ఏకా మురళి జిల్లా విద్యాధికారిని చంద్రకళ నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత హాజరైనారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎంఆర్ శేషగిరి రావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ కృతిక శుక్లా ఐఏఎస్ ఆదేశాల మేరకు 2025 మెగా డీఎస్సీ పల్నాడు జిల్లాలో ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటి అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, దేశ భవిష్యత్తును, దేశ ఆకృతిని మార్చగల శక్తి ఉన్నవారు ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం ఉపాధ్యాయులు మాత్రమేనని ఉపాధ్యాయులు అంటే కేవలం విద్యార్థులకు నూరు మార్కుల కోసం కాకుండా నూరేళ్ల జీవితం కోసం ఎలా తయారు చేయాలో విద్యాబోధన చేయాలని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని తెలియజేస్తూ కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి మధులత మాట్లాడుతూ గురుసాక్షాత్ పరబ్రహ్మ అంటారు మనం పుట్టినప్పుడు బ్రహ్మ ఏ రాత రాస్తాడో మనకు తెలియదు కానీ మన భవిష్యత్తును మార్చుకునే శక్తిని గురువు మాత్రమే ప్రసాదిస్తాడని అందుకే గురు సాక్షాత్ పరబ్రహ్మ అంటామని తల్లిదండ్రుల తర్వాత కూడా అంత గొప్ప ఉన్నత స్థానాన్ని మనం సమాజం గురువులకు ఇచ్చింది కాబట్టి కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆ స్థానాన్ని నిలబెట్టుకోవాలని తెలియజేశారు జిల్లా విద్యాధికారి శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ నూతనంగా ఎంపికై ఉపాధ్యాయ వృత్తిని చేపట్టబోతున్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు ఏ విధంగా అయితే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగారు అదేవిధంగా మీ యొక్క విద్యార్థిని విద్యార్థులను కూడా ఎంతో ఉన్నత స్థానాల్లో నిలిపేలాగా విద్యాబోధన. చేయాలని తెలియజేశారు జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి మాట్లాడుతూ మీరు ఎంచుకున్న వృత్తి నోబెల్ ప్రొఫెషన్ ఎందుకంటే ఎంతో ఉన్నతమైన స్థానాల్లో ఉన్న వారందరూ గురువులు నుండి విద్యను అభ్యసించిన వారే తల్లితండ్రులు జన్మనిస్తే వాళ్ళ భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులని తెలియజేస్తూ నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు ముఖ్యఅతిథి నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ ద్వారా పలనాడు జిల్లా నుండి దాదాపు 56 మంది మెరిట్ ర్యాంక్ ద్వారా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ప్రభుత్వపరంగా మరియు రెడ్ క్రాస్ పరంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచి విషయం అని తెలియజేస్తూ , ఉపాధ్యాయులు విద్యార్థులను మార్కుల కోసమే కాకుండా మంచి విలువలను, సమాజసేవలను విద్యార్థులకు నేర్పాలని విద్యార్థి విద్యార్థులను ఒక కలెక్టర్ గాను, పొలిటిషన్ గాను,మంచి పౌరుడిగాను, మంచి నాయకుడిగాను ఎంతో ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దే శక్తి సామర్థ్యం ఉపాధ్యాయులకు ఉన్నదని అందువలన ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని అటువంటి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టబోతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎం ఆర్ శేషగిరి రావు వైస్ చైర్మన్ కే.యం. యన్. వి. శ్రీనివాస గుప్తా కోశాధికారి నంద్యాల రాంప్రసాద్ రెడ్డి మేనేజింగ్ కమిటీ సభ్యులు బత్తుల మురళి విన్సెంట్ పాల్ డాక్టర్ సృజనా భుజంగరావు రెడ్ క్రాస్ సిబ్బంది, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగింత

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్స్ యొక్క ఆచూకీ కొరకు సీఈఐఆర్ పోర్టల్ నందు పొందుపరిచి వినుకొండ పట్టణ సిఐ 7 సెల్ ఫోన్ ట్రేస్ చేయడం జరిగింది. సదరు మొబైల్స్ ను బాధితులకు అప్పగించడం అయింది.

## సోమవారం పి.జి.ఆర్.ఎస్ లేదు

**గుంటూరు:** దీపావళి పండుగ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం సోమవారం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండుగ సందర్భంగా సెలవు దినం కావడంతో పి.జి.ఆర్.ఎస్ జరగదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలతో రావద్దని సూచించారు.



## విద్యుత్ శాఖ పల్నాడు జిల్లా అధికారి అవగాహన ర్యాలీ

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని విద్యుత్ శాఖ పల్నాడు జిల్లా అధికారి డాక్టర్ ప్రత్తిపాటి విజయకుమార్ ప్రారంభించారు.పల్నాడు జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ జిల్లా అధికారి డాక్టర్ ప్రత్తిపాటి విజయ్ కుమార్ సారధ్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ మరియు సోలార్ విద్యుత్తు అవగాహన ర్యాలీని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణ లో పచ్చ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ యొక్క ర్యాలీ పట్టణ పురవీధులలో శివుడు బొమ్మ సెంటర్ మీదుగా ప్రధాన రహదారి లో ఉన్నఅంబేద్కర్ సెంటర్ వరకు అక్కడ నుండి పాండురంగ స్వామి దేవాలయం మీదుగా కోట సెంటర్ నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు విద్యుత్ శాఖ సిబ్బందితో ప్లకార్డ్స్ పట్టుకొని అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. దారి పొడవునా కరపత్రాలు కూడా పంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ భారత ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సూపర్ సేవింగ్స్ సూపర్ జిఎస్టి వల్ల విద్యుత్ గృహ ఉపకరణాలు రేట్లు తగ్గినాయని అదేవిధంగా సోలార్ విద్యుత్తు పెట్టుకుంటానికి ముందుకు వచ్చే వారికి జీఎస్టీ రేటు తగ్గడం వలన వారికి లాభం కలుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబోట్లు మాట్లాడుతూ విద్యుత్ రంగ సంస్థలో గృహ వినియోగదారులకు అదనపులోడు ఉంటే 50 శాతం రాయితీ ద్వారా లోడు క్రమబద్ధీకరణ పథకం ఉన్నదని దీనిని ప్రతి ఒక్క గృహ వినియోదారుడు వినియోగించుకోవాలని కోరారు అవగాహన ర్యాలీలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్లు రఫీ సురేంద్ర బాబు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు సాంబశివరావు,మౌళి, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ బృందం దాడుల



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఎస్బి సీఐ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ బృంద%శీ% కు అందిన సమాచారం మేరకు పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ భవనంలో పేకాట ఆడుతున్న వారిపై యస్. ఐ రెహ్మాన్ ఆద్వర్యం లో దాడి చేసి పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 10 సెల్ ఫోన్లను, రూ.25,500/- నగదును, నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. గుంటూరు జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా టాస్క్ ఫోర్స్ బృందంచే దాడులు నిర్వహిస్తున్నామని, అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు తెలిపారు

# పి.సి.పి.ఎన్.డి.టి చట్టం పకడ్బందీగా అమలు చేయాలి



**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** పి.సి.పి.ఎన్.డి.టి చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి చట్టం అమలు జిల్లా స్థాయి కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం అయింది. సభ్యులు రెండవ అదనపు జిల్లా న్యాయ మూర్తి వై.నాగరాజు, మూడవ అదనపు జిల్లా న్యాయ మూర్తి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా పాల్గొన్నారు. అదనపు జిల్లా న్యాయ మూర్తులు అల్ట్రా సౌండ్ క్లినిక్ లు కలిగిన నర్సింగ్ హోమ్ లు, ఇమేజింగ్ కేంద్రాలు, జెనెటిక్ మొబైల్ కేంద్రాలు కొత్త రిజిస్ట్రేషన్ లు, రెన్యువల్ లు, మార్పులు చేర్పులు, సరోగసి క్లినిక్ లు తదితర సంస్థలను పూర్తి స్థాయిలో తనిఖీలు చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. వాటి తనిఖీల షెడ్యూల్ ను ముందుగా కమిటీ సభ్యులకు అందరికి అందించాలని స్పష్టం చేశారు. ఆయా కేంద్రాల వివిధ స్థాయిల అనుమతుల్లో నిబంధనలు, నిర్దేశిత గడువు ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి తనిఖీల వివరాలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాలుష్యం లేని దీపావళి... ఆనందమైన దీపావళి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కాలుష్యం లేని దీపావళి... ఆనందమైన దీపావళి అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి దీపావళిపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శనివారం విడుదల చేశారు. దీపాలను వెలిగించడం మన సంస్కృతిలో భాగమని కాలుష్యానికి కారణమయ్యే టపాసుల జోలికి వెళ్ళవద్దని పిలుపునిచ్చారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా ప్రజలు హరిత టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వహక ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు తదితరులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్యంపై అవగాహన ర్యాలీ




**తెనాలి, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పురస్కరించుకొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో వాయు కాలుష్యంపై అవగాహన ర్యాలీ శనివారం నిర్వ హించారు. ర్యాలీని మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక ప్రారంభించారు. గాంధీచౌక నుండి చిట్టి ఆంజనేయ స్వామి వారి దేవ స్థానము వరకు విద్యార్థులు క్లీన్ ఏయిర్ పై పలు నినాదాలు చేశారు. వాయు కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వాయు కాలుష్య నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు. కమీషనరు జె.రామ అప్పల నాయిడు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు వాయు కాలుష్య నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మెంబర్ ఈదర వేంకట పూర్ణచంద్ర రావు, ప్రజారోగ్య శాఖాధికారి యం.ఏసుబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ అనిల్ కుమార్, శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం




**తెనాలి, మేజర్ న్యూస్ :** జీఎస్టీ తగ్గింపు ద్వారా పునరుద్పాదక రంగానికి కేంద్ర ప్రభుత్వం మంచి బహుమతి ఇచ్చిందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటిబ్ ఇంజనీర్ సత్యనారాయణ పేర్కొన్నారు. తెనాలిలోని చెంచుపేటలో ఉన్న డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. డివిజనల్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ, గుంటూరు రెవెన్యూ ఏవో కృష్ణారెడ్డి, ఏడీఈ బొరుగడ్డ అశోక్ కుమార్ లు జీఎస్టీ తగ్గింపుపై సిబ్బందికి అవగాహన కల్పించారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## పరిశుభ్రమైన గాలి విషయంపై దుగ్గిరాలలో ర్యాలీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం దుగ్గిరాల గ్రామపం చాయతీ పరిధిలో ఈ మాసపు థీమ్ విషయంపై ర్యాలీ నిర్వహించారు. క్లీన్ ఎయిర్ విషయంపై ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. కొత్త లాకుల వద్ద గల గ్రామ పంచాయతీ పార్కును పునరుదించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ సర్పంచ్ బి.ఖుషి భాయ్, దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, మాజీ ఎంపీపీ వెనిగండ్ల శ్రీకృష్ణ ప్రసాద్, కె.ఆర్.ఆర్.ఎమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ కే. గిరిధర్ పంచాయతీ సెక్రెటరీ కె.వివేకానంద, జున్ను ఖాన్ తెలుగుదేశం పార్టీ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బ ంది డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈమని గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై ప్రత్యేక శానిటేషన్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామం లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్ర మంలో భాగంగా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. దీని లో భాగంగా అక్టోబర్ నెల స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవి తం పైన ప్రజలకు పలు సందేశాలు అందజేశారు. తదుపరి స్కూల్ విద్యార్థుల తో గ్రామంలో ర్యాలీ. మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెత్త నుండి సంపద కేంద్రం మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం పీపీ షేక్ జబీన్, వైస్ ఎంపీపీ సాయి చైత న్య, సర్పంచి ఎస్ హారిణి ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే జే నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి ఏ.రామ్ కుమార్, సచివాలయ సిబ్బంది వివో ఏలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించిన పోలీసులు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లలో పోలీసు అధికారులు సిబ్బంది కలిసి శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లోపల, ఆవరణలలో, పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పరిసరాలను పరిశుభ్రం చేశారు పిచ్చి మొక్కలను తొలగించారు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ పోలీసు అధికారులకు, సిబ్బంది కి సూచించారు.

## వెంగళాయపాలెంలో "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర"




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** వెంగళాయపాలెం గ్రామంలో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మము లో స్వచ్ఛ గాలి అనే అంశం పైన గ్రామ సభ సర్పంచ్ నల్లపాటి లలిత కుమారి అధ్యక్షతన జరిగినది. కార్యక్రమంలో భాగంగా నడక ర్యా లీ, సైకిల్ ర్యాలీ, ప్రతిజ్ఞ మరియు మొక్కలు నాటే కార్యక్రమము నిర్వహి ంచారు. ముఖ్య అతిధిగా జిల్లా పరి షత్ సీఈఓ జ్యోతి బసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... గాలి యొక్క నాణ్యత, ప్రమా ణాలు, కలుషిత గాలి వలన కలుగు దుష్ఫలితాలు గురించి తెలియజేసా రు. విశిష్ఠ అతిధిగా జిల్లా పంచాయి తీ అధికారి నాగ సాయి కుమార్ మాట్లాడుతూ పరిశ్రమలు, మోటార్ వాహనాల వలన కలిగే గాలి కలుషి తం గురించి వివరించి ప్రతి ఒక్కరు ప్రజా రవాణా వ్యవస్థల్ని వినియోగిం చుకోవాలని తెలియజేసారు. సి ఆర్ డి ఏ హార్టికల్చర్ అండ్ ప్లాంటేషన్ అడిషనల్ కమిషనర్ – శివ ప్రసాద్ ప్రకృతి లో జీవ సమతుల్యత, చెట్లు మరియు నీటి చెరువుల ఆవశ్యకత గురించి తెలియజేసారు. కార్యక్రమ ము లో ఎంపీడీఓ బండి శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీఓ కే శ్రీనివాస్, ప్రత్తి పాడు పంచాయితీరాజ్ ఇంజనీరి ంగ్ విభాగం డీఈఈ భాను ప్రకాష్, పం చాయితీ కార్యదర్శి వి.రవి, పంచాయితీ రాజ్ ఏఈ, సీనియర్ క్వాలి టీ కం ట్రోల్ ఆఫీసర్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, గ్రామా సచివాల య సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ధన్వంతరి జయంతి మహోత్సవం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక షరాఫ్ బజార్లోని శ్రీ సువర్చల సమేత శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీ ధన్వంతరి జయంతి మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని మండపం లో శ్రీ ధన్వంతరి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన బృందం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భక్తులు మహిళల విశేషంగా పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి హరి ప్రసాద్, ఆలయ వంశపారంపర్య అర్చకులు రొం పిచర్ల శ్రీనివాస మూర్తి నేతృత్వంలో గ్రామీణ ప్రాంతంలో వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ అద్దేపల్లి శ్రీమన్నారాయణ చార్యులు, డాక్టర్ నారాయణం వేణుగోపాల్, ఫిజియోథెరపీ విభాగంలో సేవలందిస్తున్న డాక్టర్ బండారు రవికాంత్ లను నిర్వాహకులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు ధన్వంతరి జయంతి విశిష్టతను వివరి ంచారు. ధన్వంతరి జయంతి నీ ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభిన ందించారు. కార్యక్రమంలో భాగంగా సంకీర్తన బృందం సభ్యులు శ్రీ వెంకటేశ్వర గానామృత కార్యక్రమం, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో అర్చకులు ఆర్.వి.కిరణ్ కుమార్, సంకీర్తన అధ్యక్షురాలు మూర్తి అను రాధ, ట్రస్టు సభ్యులు జంజ్యం రామారావు, మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, మదుపల్లి చంద్రశేఖర్, రొంపిచర్ల సురేష్ మాజేటి వెంకటేష్, వెచ్చా కిషోర్, సంకీర్తన సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య పై సమావేశం




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల సమైక్యలో పనిచేస్తున్న సిబ్బందికి మండల సమైక్య లోని కాంపోనెంట్ల పైన శనివారం రివ్యూ సమావేశం ను నిర్వహించారు. సమావేశంలో బ్యాంకు లింకేజీ శ్రీనిధి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పురోగతి, వ్యక్తిగత రుణాలు ఫామ్ నాన్ ఫామ్ మొదలగు విషయాలపై సమీక్ష. నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ టీవీ విజయలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ కిరణ్ కుమార్, జీవనోపాదుల డిపిఎం అశోక్ కుమార్, బ్యాంక్ లింకేజీ డిపిఎం కేశవకుమార్, ఐబీడీపీఎం శివప్రసాద్ రెడ్డి, శ్రీనిధి ఏజీఎం హర్షవర్ధన్, మండల ఏ.పి ఎం సురేష్ కుమార్, జేడీఎం జాబ్స్ రాంబాబు, వివిధ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హై రిస్క్ గర్భిణీల పట్ల పర్యవేక్షణ ఉండాలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో వైద్య సేవలు విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఔట్ పేషెంట్ (ఓ.పి) సేవలు మెరుగుపడాలని అన్నారు. ఓ.పి సేవలు మెరుగు పరచడంతో పాటు ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శనివారం సమీక్షించారు. కొల్లిపర సి.హెచ్.సీలో ఒక్క ప్రసవం కూడా కాకపోవడం, పొన్నూరులో 10, ప్రత్తిపాడులో ఒక ప్రసవం మాత్రమే జరగడం పట్ల ప్రశ్నించారు. పొన్నూరులో 80 శాతం ఓ.పి ఉండటం, మిగిలిన ఆసుపత్రుల్లో 50 శాతం వరకు ఉండటం, జిల్లా ఆసుపత్రిలో సైతం 58 శాతం మాత్రమే ఉండటాన్ని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. అవసరమైతే వైద్యుల సర్దుబాటు చేయాలని తద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. పేద ప్రజలు ఎక్కువగా సేవలు పొందుటకు ఏర్పాటు చేసిన వైద్య కేంద్రాల్లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వైద్య సేవలు అందించడం అవశ్యం అన్నారు. ప్రభుత్వం వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్న సంగతిని గుర్తించాలని చెప్పారు. ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు కూడా జరగాలని అన్నారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం క్రింద వివిధ కారణాల వలన వయస్సుకు తగిన ఎదుగుదల, బరువు లేని చిన్నారులను గుర్తించి విశ్లేషణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎంత మంది చిన్నారులకు చికిత్స చేయించారని ప్రశ్నించారు. దీపావళి అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డెంగ్యూ వంటి వ్యాధుల ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందుగానే అన్ని నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హై రిస్క్ గర్భిణీల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భం దాల్చిన వెంటనే నమోదు కావాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆశా స్థాయి నుంచి ప్రతి రోజు పర్యవేక్షణ జరగాలన్నారు. నివారించ దగ్గ మాతృ మరణాలు జరిగితే ఆశా, ఏ.ఎన్.ఎంతో సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణీల్లో రక్త హీనత లేకుండా చూడాలని, పౌష్టిక ఆహారం పక్కాగా అందాలని అన్నారు. ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిని గూర్చి వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి మాట్లాడుతూ హై రిస్క్ గర్భిణీలు 21 శాతం ఉన్నారన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు 74 శాతం పూర్తి అయిందన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు మాట్లాడుతూ కొన్ని వైద్య పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కొల్లిపర సి.హెచ్.సిలో రక్త నిధి కేంద్రం ఏర్పాటుకు లైసెన్స్ కు దరఖాస్తు చేశామన్నారు. తెనాలిలో ఉన్న జిల్లా ఆసుపత్రికి బ్లడ్ కాంపోనెంట్ యూనిట్ మంజూరు అయిందన్నారు. మందుల కొరత లేదని, జిల్లా ఆసుపత్రిలో 104 రకాల పరీక్షలు, సి.హెచ్.సిలలో 72 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో రూ.47 కోట్లతో ఎం.సి.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం జరుగుతోందని, 75 శాతం పనులు పూర్తి అయ్యాయని వివరించారు. ఎన్.టి.ఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి విజయ్ మాట్లాడుతూ జిల్లాలో 94 ఆసుపత్రులు ఎన్.టి.ఆర్ వైద్య సేవ క్రింద నమోదై ఉన్నాయని వాటిలో 34 సమ్మెలో పాల్గొంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం వస్తున్న కేసులను సమ్మెలో పాల్గొనని ఆసుపత్రులకు పంపిస్తున్నామని, ఇప్పటి వరకు ఎటువంటి దుర్ఘటనలు జరగలేదని వివరించారు. జిల్లాలో 6.06 లక్షల ఎన్.టి.ఆర్ వైద్య సేవ కార్డులు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం పై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్, చెక్ లను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, సోలార్ విద్యుత్తు అవగాహన ర్యాలీని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణ లో పచ్చ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ యొక్క ర్యాలీ పట్టణ పురవీధులలో శివుడు బొమ్మ సెంటర్ మీదుగా ప్రధాన రహదారి లో ఉన్నఅంబేద్కర్ సెంటర్ వరకు అక్కడ నుండి పాండురంగ స్వామి దేవాలయం మీదుగా కోట సెంటర్ నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు విద్యుత్ శాఖ సిబ్బందితో ప్లకార్డ్స్ పట్టుకొని అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. దారి పొడవునా కరపత్రాలు కూడా పంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ భారత ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సూపర్ సేవింగ్స్ సూపర్ జిఎస్టి వల్ల విద్యుత్ గృహ ఉపకరణాలు రేట్లు తగ్గినాయని అదేవిధంగా సోలార్ విద్యుత్తు పెట్టుకుంటానికి ముందుకు వచ్చే వారికి జీఎస్టీ రేటు తగ్గడం వలన వారికి లాభం కలుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబోట్లు మాట్లాడుతూ విద్యుత్ రంగ సంస్థలో గృహ వినియోగదారులకు అదనపులోడు ఉంటే 50 శాతం రాయితీ ద్వారా లోడు క్రమబద్ధీకరణ పథకం ఉన్నదని దీనిని ప్రతి ఒక్క గృహ వినియోదారుడు వినియోగించుకోవాలని కోరారు ఈ అవగాహన ర్యాలీలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్లు రఫీ సురేంద్ర బాబు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు సాంబశివరావు, మౌళి, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్తీకమాస ఏర్పాట్లపై సిబ్బందితో సమీక్షా సమావేశము



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థాన ఉపకమీషరు గోగినేని లీలాకుమార్ శనివారము మధ్యాహ్నం కార్తీకమాస ఏర్పాట్లపై అర్చకస్వాములు, కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశము నిర్వహించినారు. తేది: 22-10-2025 నుండి తేది: 20-11-2025 వరకు కార్తీకమాసము సందర్భముగా భక్తులు ఏ విధమ్మైన అసౌకర్యము కలుగకుండా తీసుకొనవలసిన ఏర్పాట్లపై చర్చించి తగు సూచనలు చేసినారు. భక్తుల పట్ల ఆలయములో పనిచేయు ప్రతి ఒకరు మర్యాదగా మెలగాలని, గర్భాలయము నందు అభిషేకములు, దర్శనములు విషయములో సిబ్బందికి తగు ఆదేశములు చేసినారు. శానిటేషన్ తనిఖీదారులతో ప్రత్యేకముగా మాట్లాడి తగు సూచనలు చేసినారు. ఎప్పటికప్పుడు దేవాలయ ప్రాంగణము శానిటేషన్ సిబ్బందితో క్లీనింగ్ చేయించాలని సూచించినారు. సేవా టిక్కెట్ కౌంటరు సిబ్బంది, అన్న ప్రసాదము వితరణ సిబ్బందికి తగు సూచనలు చేసినారు. సిబ్బంది అందరి సహకారముతో కార్తీకమాసము విజయవంతముగా పూర్తి చేయాలని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సమావేశములో స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు అర్చకస్వాములు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలని, పర్యవేక్షణ కోసం విధులు కేటాయించిన వార్డ్ సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షణ చేసి, ఏమైనా లోపాలు గుర్తిస్తే నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం పల్నాడు బస్టాండ్ సెంటర్లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్ల పరిసరాల్లో ఆహారం తీసుకునే వారికి ఇబ్బంది లేకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, మౌలిక వసతులు కల్పించేలా పర్యవేక్షణ కోసం వార్డ్ సచివాలయ కార్యదర్శులను కేటాయించామని, వారు నిర్దేశిత సమయంలో క్యాంటీన్లో ఉండాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# నేడు 163 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

### రూ.7.45 లక్షల పంపిణీ
### రూ.3.75 లక్షలు అందజేయనున్న తులసి సీడ్స్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నేడు **"కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ - గుంటూరు" "రోపా - కర్నూలు"** వారి సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 163 మంది పేద విద్యార్థులకు ఏడు లక్షల నలభై ఐదు వేల రూపాయలు ఉపకార వేతనాలుగా పంపిణీ చేయను న్నారు. ఇందులో మూడు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు తులసి సీడ్స్ కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్డ్ ద్వారా పేద విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం కర్నూలు లోని జిల్లా పరిషత్ మెయిన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యి వితరణ చేయనున్నారు అని తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర తెలియజేశారు.

# బాధ్యతగా విధులు నిర్వహించాలి - కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుధ్య పనుల్లో సిబ్బంది, అధికారులు భాధ్యతగా కేటాయించిన విధులు నిర్వహించాలని, సచివాలయాల కార్యదర్శులు మరింత చొరవ కల్గి ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కమిషనర్ గుండారావుపేటలో పారిశుధ్య పనులు, చెక్కల బజార్ లోఆక్రమణలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, గుండారావుపేట, జీటి రోడ్లో డ్రైన్ల అపరిశుభ్రంపై స్థానిక ప్రజారోగ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్వలను మధ్యాహ్నం సమయంలో శుభ్రం చేయాలని, కాల్వల్లో టీ కప్పులు లేదా వ్యర్థాలు వేసే షాప్‌లను సీజ్ చేసి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే ప్రజారోగ్య కార్మికులకే చెత్త ఇవ్వాలి తప్ప రోడ్ల మీద, కాల్వల్లో వేయవద్దని తెలిపారు. డ్రైన్, రోడ్ ని ఆక్రమణ చేసిన చెక్కల బజార్ లో ఆక్రమణలను తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. జీటీ రోడ్లో ఆక్రమణల తొలగింపు అనంతరం నూరుశాతం పూడిక తీయించాలని ఇంజినీరింగ్ అధికారులను, ఆక్రమణలు పునరావృతం కాకుండా పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ




**మాచవరం, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మాచవరం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సబ్ స్టేషన్ నుండిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాచవరం సెక్షన్ సబ్ ఇంజనీర్ డానియల్ సూరజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల విద్యుత్ పరికరాలకు గతంలో ఉన్న జీఎస్టీ కంటే తగ్గించి మార్కెట్లోకి విడుదల చేసింది అన్నారు విద్యుత్తును పొదుపు చేసుకునేందుకు సోలార్ పవర్ పునరుత్పాదన శక్తి పరికరాలు సూర్యఘర్ సోలార్ ప్యానల్స్ సౌర శక్తి వినియోగం లాంటి ఎన్నో విద్యుత్కు సంబంధించిన వస్తువులపై జిఎస్టి తక్కువ చేశారు అన్నారు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సౌర శక్తి వినియోగించుకోవాలని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎల్ఐ విజయ్ కుమార్ ఎల్ ఎం గంగాధర్ వెంకట్ లక్ష్మయ్య విద్యుత్ సిబ్బంది సబ్ స్టేషన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి బస్సు యాత్ర




- ఏఐఎస్ఎఫ్ బస్సు జాతా వాల్ పోస్టర్ విడుదల
- నవంబర్ 1న గుంటూరు కు వచ్చే బస్సు యాత్ర ను విజయవంతం చేయండి

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తపేట మల్లయ్య లింగం భవన్ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగు బస్సు జాతా ను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి నవంబర్ 12 వరకు ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి బస్సు జాత కొనసాగుతుంద న్నారు. పిపిపి పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్న కూటమి ప్రభుత్వం ఆలోచనలను విరమించుకోవాలని ప్రభుత్వ వైద్య పేదలకి అందజేయాలని ఆలోచన ఉంటే నారాయణ, గీతం, విట్ కళాశాలలో పిపిపి విధానం అమలు చేయాలని సవాల్ విసిరారు డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందక ఉద్యోగ, ఉపాధి లేక ఫీజు రీయింబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల కాక విద్యార్థుల నరకయాతన అనుభవిస్తున్నారని యువగళం పాదయాత్రలో నేను అధికారంలోకి వస్తే బకాయిలన్నీ పూర్తిస్థాయిలో విడుదల చేస్తాను చెప్పి అధికారంలోకి వచ్చాక తానే స్వయాన విద్యాశాఖ మంత్రి అయినా విద్యారంగ సమస్యలు గాలికి వదిలేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తున్నారని గుర్తు చేశారు, అలాగే బీసీ ఎస్సీ ఎస్టీ వసతి గృహాలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని సొంత భవనాలు లేక పాము కాట్లతో, విష జ్వరాలతో మరణిస్తున్నారని నిన్నటికి మొన్న కురుపాంలో 150 మంది విద్యార్థుల గురైతే నలుగురు విద్యార్థులు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. 20 మంది విద్యార్థులు కేజీహెచ్ పాలైతే ఈ ప్రభుత్వానికి మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. జిల్లా కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ బస్సు యాత్ర నవంబర్ 1 వ తేదీన గుంటూరు జిల్లా కు వస్తుంది అని విద్యారంగ సమస్యలు పరిష్కారానికై గుంటూరు నగరంలో 2 వేల మంది విద్యార్థులతో భారి బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ప్రణీత్, జిల్లా నాయకులు అజయ్, చందు, సుభాష్, అమీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందించాలి



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేలా విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, విద్యుత్, ట్రాన్స్ కో శాఖ, నెడ్ క్యాప్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ వివరాలు, విద్యుత్ వినియోగం, లభ్యత, విద్యుత్ మౌలిక సౌకర్యాల అభివృద్ధి పనులు, సూర్యఘర్ యూనిట్లు, సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా రూఫ్ టాప్ సోలార్ యూనిట్లు ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా రూఫ్ టాప్ సోలార్ యూనిట్లు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో కాకుమానువారితోట సమీపంలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీపీడీసీఎల్ ఎస్ఈ సీహెచ్ రమేష్ , సీఆర్డీఏ సర్కిల్ డీఈఈ జె హరిబాబు, ట్రాన్స్ కో (ఓ అండ్ ఎం) ఎస్ఈ పీ ఆర్ సి ప్రసాదు, నెడ్ క్యాప్ జూనియర్ మేనేజరు జి వికాస్, సీపీఓ కార్యాలయం సూపరింటెండెంట్ యూవీ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**మాచవరం, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్. అబ్దుల్లా అన్నారు. మాచవరం ఎస్ఐ తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో మరియు పోలీస్ స్టేషన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని చెత్తాచెదారాలను తొలగించారు, ఆయా పంచాయతీల పరిధిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు వేమవరం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు పెరుగు రామయ్య రోడ్లు ఊడ్చి మరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతిరోజు తమ పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో చెత్తను సేకరిస్తున్నారని ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాన్ని అడ్డుకోబోయిన టీడీపీ కార్యకర్త

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం ప్రతి నెల 3వ శనివారముల నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు భావించారు. ఈ కార్యక్రమం లో భాగంగానే శనివారం ఉదయం 53 వ డివిజన్ లో నిర్వహించాలని కింది స్థాయి అధికారులకు ఆదేశాలు అందాయి. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ లను కూడా భాగస్వామ్యం చేయాలనే ఆదేశాలు కూడా ఉన్నాయి. ఇందుకు భిన్నంగా 53 వ డివిజన్ కు చెందిన టీడీపీ కార్యకర్త ఒకరు ఈ కార్యమాన్ని అడ్డుకున్నారు. టీడీపీ అధికారం లో ఉంది కాబట్టి తన ఆధ్వర్యంలో నే జరగాలని కార్పొరేటర్ ని భాగస్వామ్యం చేస్తే ఊరుకునేది లేదని జీఎంసీ సిబ్బందిని భయ భ్రాంతులకు గురిచేశాడు దింతో విస్తూపోవడం కార్పొరేటర్ వంశీ పని ఐనది.దీన్ని అవమానం గా భావించిన వంశీ తాను నేరుగా ప్రజల చేత ఎన్నుకోబడ్డా నని తానే అధికారిక కార్యక్రమం లో పాల్గొంటానని తేల్చి చెప్పారు. అవసరం ఐతే కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేస్తానని జీఎంసీ సిబ్బందికి తేగేసి చెప్పారు. ఒకరు స్థానిక నేత అని చెప్పుకుంటే మరొకరు తమ పార్టీ రాష్ట్రం లో అధికారంలో ఉందని బెదిరింపులకు దిగినట్లు గా స్థానికులు చెప్పారు. ఇంతటి తో ఆగక ఎమ్మెల్యే నసీర్ వద్ద పంచాయతీ పెడతానని బెదిరింపులకు దిగారు. దింతో వైసీపీ, టీడీపీ పార్టీ లకు చెందిన చోట నాయకుల మధ్య చిన్న పాటి తోపులాట జరిగింది. ఈ విధంగా ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగ స్వామ్యం చేయకుండా అసగడుగునా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కార్పొరేటర్ వంశీ విలేకరులతో వాపోయారు. గుంటూరు జీఎంసీ లో తీవ్రస్థాయిలో ప్రోటోకాల్ ఉల్లం ఘన జరుగుతుంది అని టీడీపీ నాయకులను, కార్యకర్తలను అదుపు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీ నేతలదే అని, కాలం ఎప్పుడూ ఒకే తీరుగా ఉండదని పార్టీ పేరుతో పెత్తనం చేసే వారికి సున్నితంగా హెచ్చరించారు. కొద్దిసేపటికి వివాదం సర్దు మణిగిన తరువాత ప్రోటోకాల్ ప్రకారమే కార్పొరేటర్ వంశీ ప్రభుత్వ కార్యక్రమం జీఎంసీ సిబ్బందితో కలిసి నిర్వహించారు.

## వైద్య పితామహుడు ధన్వంతరి
### ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** అధర్వణ వేదంలో భాగమైన ధన్వంతరి వైద్యాన్ని ప్రచారం చేసి సకల జనులకు ఆరోగ్యాన్ని ప్రసాదించిన ఘనత ధన్వంతరికి దక్కుతుందని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నాయిబ్రాహ్మణుల ఆధ్వర్యంలో స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శనివారం ధన్వంతరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్వంతరి చిత్రపటానికి ఎమ్మెల్యే నసీర్ నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశ ఆయుర్వేద వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రథమ వైద్యులు ధన్వంతరి అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పేద వారికి కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని తెలిపారు. నాయిబ్రాహ్మణుల బార్బర్ షాపులకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లువంటిదని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందన్నారు.

## భాధిత కాపు కుటుంబానికి న్యాయం చేయాలి



**వినుకొండ మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా, కందుకూరు నియోజకవర్గం, గుడ్లూరు మండలం, దారకానిపాడు గ్రామానికి చెందిన తెలుగు దేశం నాయకుడు కాకర్ల హరిశ్చంద్ర ప్రసాద్ చేతిలో హత్యకు గురైన కాపు సామాజిక వర్గానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి న్యాయం చేయాలని వినుకొండ నియోజకవర్గం కాపు సంఘం ఆధ్వర్యంలో వినుకొండ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కేసులో నిందితులకు కఠిన శిక్షపడే విధంగా పూర్తి స్థాయిలో సీబీసీఐడీ ద్వారా విచారణ జరిపి ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్ గారిని, ముఖ్యమంత్రి గారిని,డిప్యూటీ ముఖ్యమంత్రిగారిని, హోంమంత్రి గారిని గౌరవ తహసీల్దార్ గారి ద్వారా కోరడం జరిగింది. తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని లక్ష్మీనాయుడు భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఈ దాడిలో గాయపడిన పవన్, భార్గవ్ ల వైద్య ఖర్చులతో పాటు వారిరువురికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి వారికి ఇంటి స్థలం కేటాయించాలని లక్ష్మీనాయుడు పిల్లలు ఇద్దరి చదువుల నిమిత్తం వారికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. భాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాపు యువసేన రాష్ట్ర అధ్యక్షుడు కర్ణా శ్రీనివాసరావు, కాపు నాయకులు మల్లిశెట్టి నరేష్, మారాసు వీరేంద్ర,పత్తి మణికంఠ, బండ్ల శ్రీను, ఓబులశెట్టి పిచ్చయ్య,సూరే ప్రసాద్ తిరుమలశెట్టి కొండలు,ఆసా మనోహర్, కందా వెంకటేశ్వర్లు(బాబు), మారాసు కొండలు, తాడి అమర్ మరియు నియోజకవర్గ కాపు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం - గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు మేజర్ న్యూస్ :** అభివృద్ధికి కేరాఫ్ కూటమి ప్రభుత్వమని, ఏడాది కాలంలోనే నిరూపించామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.2.32 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని నార్త్ ప్యారిస్ చర్చి నుంచి ఎన్టీఆర్ ఐలాండ్ వరకు 99 లక్షలతో డ్రెయిన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పొన్నూరు రోడ్డుకు ఇరువైపులా రూ. 1.33 కోట్లతో బీటీ రోడ్ల నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఆయా పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. చేపట్టిన పనులు నాణ్యతాప్రమాణాలతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలన నవచరిత్రకు నాంది అని పేర్కొన్నారు. గుంటూరు నగరంలో గత ఐదేళ్ల కాలంలో ఎటుచూసినా అభివృద్ధిపై నిర్లక్ష్యమే కనిపించిందని, కనీసం మురుగు రోడ్లు కూడా నిర్మించలేని దౌర్భాగ్యపాలన సాగించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని తెలిపారు. రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా, ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ షాజీలా, కార్పొరేటర్లు చిష్టి, మీరవలి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తిరువలూరి పద్మావతి, కొనకళ్ల సత్యం, షౌకత్, అబ్దుల్ కొద్దూస్, మన్యం శీను, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, ఎస్ ఎస్ పి జాదా, మారం కిషోర్, కోటేశ్వరరావు, ఫారూఖ్, సుభాని, మాజీ కార్పొరేటర్ బాషి, హిదాయతుల్ల, బాబ్జి, రషీద్ తదితరులు పాల్గొన్నారు.